| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| **A-06-02** | **EDUCATION** | **II** |

| HALL TICKET NUMBER | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

| OMR SHEET NUMBER | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

| QUESTION BOOKLET NUMBER |
|---|
| |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 1 HOUR 15 MINUTES | 100 | 24 | 50 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidate's Signature** **Name and Signature of Invigilator**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example** : (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   **ఉదాహరణ :** (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. **పరీక్ష పూర్తయిన తర్వాత మీ OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి.** వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్లవచ్చు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

# EDUCATION
# ఎడ్యుకేషన్
## Paper – II
## పేపర్ – II

1. Syad vada is the contribution of this philosophy
   (A) Buddhism
   (B) Jainism
   (C) Vedanta
   (D) Sankya

2. Find the correct sequence of reaching to the level of super mind as per Aurobindo philosophy
   1) Higher mind
   2) Over mind
   3) Illuminative mind
   4) Intuitive mind
   5) Super mind
   (A) 1, 2, 3, 4 and 5
   (B) 1, 3, 2, 4, 5
   (C) 2, 1, 3, 4, 5
   (D) 4, 2, 1, 3, 5

3. Which of the following is correct about reality of realism ?
   (A) Mind and spirit is real
   (B) Reality which exists outside mind, consciousness and experience
   (C) Reality which is in constant flux
   (D) Matter and nature is real

1. స్యాద్‌వాదాన్ని అందించిన తత్వం
   (A) బౌద్ధమతం
   (B) జైనమతం
   (C) వేదాంతం
   (D) సాంఖ్యము

2. అరవిందుని తత్వం ప్రకారం అధి మనస్సు స్థాయికి చేరే క్రమంలోని వరుసను గుర్తించండి
   1) ఉన్నత మనస్సు
   2) అతిమనస్సు
   3) జ్ఞానవంత మనస్సు
   4) అంతర్ బౌద్ధిక మనస్సు
   5) అధిమనస్సు
   (A) 1, 2, 3, 4 మరియు 5
   (B) 1, 3, 2, 4, 5
   (C) 2, 1, 3, 4, 5
   (D) 4, 2, 1, 3, 5

3. యధార్థవాదం ప్రకారం యధార్థానికి సంబంధించి కింది వాటిలో ఏది సరైనది ?
   (A) మనస్సు, చిదాత్మ (spirit) లు యధార్థం
   (B) మనస్సు, చైతన్యం, అనుభవాలకు ఆవల ఉండేదే యధార్థం
   (C) యధార్థం నిరంతరం చలన స్థితిలో ఉంటుంది
   (D) పదార్థము, ప్రకృతి యధార్థం

4. The sequence of four aspects of Brahman according to advaitha

(A) Vaisvanara → Isvara → Hiranya garba → Parabrahman

(B) Hiranya garba → Vaisvanara → Isvara → Parabrahman

(C) Vaisvanara → Hiranyagarba → Isvara → Parabrahman

(D) Parabrahman → Isvara → Hiranya garba → Vaisvnara

5. Select from the following the prominent contributors for existentialism :

(A) Perry, Adams, Kierkegaard, Heidiggar

(B) William James, Marcel, Charles pierce

(C) Plato, Kant, Descartes, Sartre

(D) Kierkegaard, Heidiggar, Marcel, Nietzsche

6. "Ultimate nature of the universe is mental i.e. the universe is one-all embracing order, it attributes this unity to the ideas and purpose of an absolute mind or God", is believed by which type of Idealism ?

(A) Absolute Idealism

(B) Subjective Idealism

(C) Objective Idealism

(D) Personal Idealism

4. అద్వైతవాదం ప్రకారం బ్రహ్మమునకు చెందిన నాలుగు అంశాల వరుస క్రమము

(A) వైశ్వనర → ఈశ్వర → హిరణ్యగర్భ → పరబ్రహ్మము

(B) హిరణ్యగర్భ → వైశ్వనర → ఈశ్వర → పరబ్రహ్మము

(C) వైశ్వనర → హిరణ్యగర్భ → ఈశ్వర → పరబ్రహ్మము

(D) పరబ్రహ్మము → ఈశ్వర → హిరణ్యగర్భ → వైశ్వనర

5. అస్తిత్వవాదానికి ప్రముఖంగా దోహదం చేసిన వారు

(A) పెర్రీ, ఆడమ్స్, కీర్క్‌గార్డ్, హెడెగ్గర్

(B) విలియం జేమ్స్, మార్షెల్, చార్లెస్ పియర్స్

(C) ప్లేటో, కాంట్, డెకార్ట్, సార్త్రె

(D) కీర్క్‌గార్డ్, హెడెగ్గర్, మార్షెల్, నీషె

6. "విశ్వం యొక్క అంతిమ స్వభావం మానసికమైనది అంటే విశ్వమనేది అన్నింటినీ ఇముడ్చుకున్న ఒక క్రమం. ఈ ఏకత్వం అనేది నిరపేక్షమనస్సు లేదా దేవునికి సంబంధించింది", అని కింది వాటిలో ఏ రకమైన భావవాదం నమ్ముతుంది.

(A) నిరపేక్ష భావవాదం

(B) ఆత్మాశ్రయ భావవాదం

(C) విషయాశ్రయ భావవాదం

(D) వ్యక్తిగత భావవాదం

7. Conflicts, tragedy, horror, anguish, solitude, uncertainties, dread, human sacrifice, etc. are reflective in

(A) Marxism

(B) Realism

(C) Humanism

(D) Existentialism

8. Which of the following school of philosophy emphasized more dynamic and progressive methods of teaching ?

(A) Pragmatism

(B) Humanism

(C) Naturalism

(D) Realism

9. Identify the meaning of the word, ‘Eschatology’ from the following statements :

(A) Discussion of the condition of soul after death

(B) Philosophical analysis of self

(C) Studies the mysteries of the world

(D) The study of creation

7. ఘర్షణలు, విషాదం, భీతి, క్షోభ, ఒంటరితనం, అనిశ్చితాలు, భయానకం, మానవ త్యాగం మొదలగు వాటిని ప్రతిబింబించేది

(A) మార్క్స్ వాదం

(B) యథార్థవాదం

(C) మానవతావాదం

(D) అస్తిత్వవాదం

8. కింది వాటిలో ఏ తత్వవాదం గతిశీల, ప్రగతిశీల బోధనా పద్ధతులను ఉద్ఘాటించింది ?

(A) వ్యావహారిక సత్తావాదం

(B) మానవతావాదం

(C) ప్రకృతివాదం

(D) యథార్థవాదం

9. కింద ఇచ్చిన వాటిలో నుంచి ‘ఎస్కటాలజి’ అనేపదానికి గల అర్థాన్ని గుర్తించండి

(A) మరణం తరువాత ఆత్మ స్థితిని చర్చించేది

(B) ఆత్మ యొక్క తాత్విక విశ్లేషణ

(C) ప్రపంచ రహస్యాలను అధ్యయనం చేసేది

(D) సృష్టిని అధ్యయనం చేసేది

**10.** The first step in the eight fold path said for cessation of suffering by Buddha

(A) Right will

(B) Right knowledge

(C) Right speech

(D) Right effort

**11.** Education was made as one of the fundamental rights as per this constitutional amendment in the year.

(A) $86^{th}$ – 2002

(B) $85^{th}$ – 2001

(C) $85^{th}$ – 2002

(D) $86^{th}$ -2001

**12.** The essence of teachings of religion was the universality of God and his accessibility both in form and without form is the belief of

(A) M.K. Gandhi

(B) Swami Vivekananda

(C) Tagore

(D) Aurobindo Ghosh

**10.** దుఃఖ నివారణకై బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గంలోని మొదటి సోపానం

(A) సమ్యక్ సంకల్పం

(B) సమ్యక్ జ్ఞానం

(C) సమ్యక్ వాక్కు

(D) సమ్యక్ ప్రయత్నం

**11.** విద్యను ప్రాథమిక హక్కుగా ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఏ సంవత్సరంలో పొందుపరిచారు ?

(A) 86 వ – 2002

(B) 85 వ – 2001

(C) 85 వ – 2002

(D) 86 వ -2001

**12.** రూపసహిత, రూపరహిత దర్శన సౌలభ్యం కలిగిన విశ్వవ్యాపిత దేవుడే మత బోధనల సారాంశం అని నమ్మిన వారు

(A) M.K. గాంధి

(B) స్వామి వివేకానంద

(C) టాగోర్

(D) అరబిందో ఘోష్

13. Match the following :

| | | | |
|---|---|---|---|
| a. | All knowledge, secular or spiritual is in human mind | 1. | M.K.Gandhi |
| b. | One who chooses the divine is chosen by the divine | 2. | Rabindranath Tagore |
| c. | Introduction to Gitanjali in English was written by | 3. | Aurobindo |
| d. | Service to humanity is the core of his philosophy | 4. | Vivekananda |
| | | 5. | W.B. Yeats |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 5 |
| (B) | 2 | 5 | 4 | 3 |
| (C) | 5 | 2 | 1 | 4 |
| (D) | 4 | 3 | 5 | 1 |

14. Match the following :

| | | | |
|---|---|---|---|
| a. | No verbal instruction | 1. | Existentialism |
| b. | Teacher as a stage setter | 2. | Realism |
| c. | Teachers ideas are not imposed on child | 3. | Naturalism |
| d. | Teacher as a guide | 4. | Idealism |
| | | 5. | Pragmatism |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 2 | 5 | 1 | 4 |
| (C) | 2 | 3 | 1 | 5 |
| (D) | 3 | 2 | 1 | 4 |

13. కింది వాటిని జతపరచండి

| | | | |
|---|---|---|---|
| a. | జ్ఞానమంతా లౌకికమా లేదా ఆధ్యాత్మికమా అన్నది మనిషిమనస్సులో ఉంటుంది | 1. | M.K. గాంధి |
| b. | ఎవరైతే దైవత్వాన్ని ఎంచుకొంటారో వారిని దైవం ఎంచుకొంటుంది | 2. | రవీంద్రనాథ్ టాగూర్ |
| c. | ఆంగ్లంలో గీతాంజలికి ఉపోద్ఘాతం వ్రాసినవారు | 3. | అరబిందో |
| d. | మానవ సేవే తత్వసార మూలమన్నవారు | 4. | వివేకానంద |
| | | 5. | W.B. ఈట్స్ |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 5 |
| (B) | 2 | 5 | 4 | 3 |
| (C) | 5 | 2 | 1 | 4 |
| (D) | 4 | 3 | 5 | 1 |

14. కింది వాటిని జతపరచండి

| | | | |
|---|---|---|---|
| a. | శాబ్ధిక బోధన వద్దు | 1. | అస్తిత్వవాదం |
| b. | ఉపాధ్యాయుడు వేదికను సిద్ధం చేసేవాడు | 2. | యధార్థవాదం |
| c. | బాలల పై ఉపాధ్యాయుని భావాలను రుద్దకూడదు | 3. | ప్రకృతివాదం |
| d. | ఉపాధ్యాయుడు ఒక మార్గదర్శి | 4. | భావవాదం |
| | | 5. | వ్యావహారిక సత్తావాదం |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 2 | 5 | 1 | 4 |
| (C) | 2 | 3 | 1 | 5 |
| (D) | 3 | 2 | 1 | 4 |

15. Which of the following is not an essential characteristic of status in modern society ?

(A) The wealth accumulated by entrepreneurship

(B) The influence enjoyed in governance

(C) The extent to which an individual distributes rewards

(D) The hereditary position of highly placed ancestors

16. Identify one among the following which is not the basic element of community.

(A) Psychological feeling

(B) Attachment with environment

(C) Relationship with territory

(D) Legal binding

17. Societies can be classified on the basis of their volume. The volume in society represents

(A) The area lying within the control of the society

(B) The extent of the feeling of sociability

(C) The amount of area available to stretch their sociability

(D) The individuals or number of social units in the society

15. ఆధునిక సమాజంలో అంతస్తుకై అవశ్యకం కాని లక్షణం కింది వాటిలో ఏది ?

(A) పరిశ్రమ స్థాపన ద్వారా కూడబెట్టిన సంపద

(B) ప్రభుత్వపాలనలో అనుభవించే పలుకుబడి

(C) వ్యక్తి ప్రతిఫలాలను పంచే పరిమాణము

(D) ఉన్నత స్థానాలలో ఉన్న పూర్వీకుల వారసత్వ హోదా

16. ఈ కింది వానిలో సంఘానికి చెందని మౌలిక అంశం ఏది ?

(A) మానసిక అనుభూతి

(B) పర్యావరణంతో అనుబంధం

(C) ప్రాంతంతో గల సంబంధం

(D) చట్టబద్ధత

17. సమాజాలను వాటి పరిమాణం ఆధారంగా వర్గీకరించవచ్చు సమాజంలోని పరిమాణం సూచించేది

(A) సమాజ నియంత్రణలో ఉన్న ప్రదేశం

(B) కలుపుగోలుతనాన్ని అనుభూతి చెందుతున్న పరిమాణం

(C) కలుపుగోలుతనాన్ని వ్యాపింపజేయుడానికి అందుబాటులో ఉన్న ప్రాంతం

(D) సమాజంలో ఉన్న వ్యక్తులు లేదా సామాజిక విభాగాలు

18. "Man goes progressively through three stages of social development – Theological, Metaphysical and scientific" according to

(A) Young and Mack

(B) Arnold Green

(C) Duncan Mitchell

(D) August Comte

19. Strata subcultures tend to be particularly distinctive when there is little opportunity to move from one stratum to another is known as

(A) Closed stratification

(B) Open stratification

(C) Stratification system

(D) Biological stratification

18. మనిషిప్రగతిశీలంగా మూడు దశలలో సామాజికంగా అభివృద్ధి చెందుతాడు. అని ఈశ్వరతత్వ, అధిభౌతిక మరియు వైజ్ఞానిక దశలని పేర్కొన్నవారు

(A) యంగ్ మరియు మాక్

(B) ఆర్నాల్డ్ గ్రీన్

(C) డంకన్ మిచెల్

(D) ఆగస్ట్ కోమ్టె

19. ఒక అంతస్తు నుండి ఇంకొక అంతస్తుకు చేరడానికి స్వల్ప అవకాశం ఉన్నప్పుడు సామాజిక అంతస్తుల ఉప సంస్కృతులు ప్రత్యేక విశిష్టతను కలిగి ఉండటాన్ని ఇలా పిలుస్తారు.

(A) సంవృత స్తరీకరణ

(B) వివృత స్తరీకరణ

(C) స్తరీకరణ వ్యవస్థ

(D) జీవ స్తరీకరణ

20. Match List 1 (article) with List 2 (Provision) and select the correct answer using the code given below the lists :

| List-1 | List-2 |
|---|---|
| a. Article 15 | 1. Abolition of untouchability |
| b. Article 330 | 2. Promotion of educational, economic interests of SC, ST and other Weaker Sections |
| c. Article 463 | 3. Prohibition of discrimination on the basis of religion, race, caste, sex or place of birth |
| d. Article 174 | 4. Reservation of seats for SC and ST in the Lok Sabha |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 4 | 3 | 1 |
| (B) | 3 | 1 | 2 | 4 |
| (C) | 2 | 1 | 3 | 4 |
| (D) | 3 | 4 | 2 | 1 |

20. పట్టిక 1 (ఆర్టికల్) ను పట్టిక 2 (ఏర్పాటు)తో జతపరచి సరైన కోడ్‌ను ఎంపిక చేసి సమాధానాన్ని గుర్తించండి.

| పట్టిక -1 | పట్టిక -2 |
|---|---|
| a. ఆర్టికల్ 15 | 1. అంటరానితనం నిర్మూలన |
| b. ఆర్టికల్ 330 | 2. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మరియు బలహీన వర్గాలను విద్యాపరంగా, ఆర్థిక ప్రయోజనాలపరంగా ప్రోత్సహించడం |
| c. ఆర్టికల్ 463 | 3. మత, జాతి, కుల, లింగ, పుట్టిన ప్రాంతం ఆధారంగా విచక్షణ చూపడాన్ని నిషేధించడం |
| d. ఆర్టికల్ 174 | 4. లోక్‌సభలో షెడ్యూల్డు కులాల వారికి షెడ్యూల్డు తెగల వారికి సీట్ల రిజర్వేషన్ |

**కోడ్స్ :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 4 | 3 | 1 |
| (B) | 3 | 1 | 2 | 4 |
| (C) | 2 | 1 | 3 | 4 |
| (D) | 3 | 4 | 2 | 1 |

**21.** Society cannot be studied in the same way as the natural world because

(A) Human behavior is meaningful, and varies between individuals and cultures

(B) It is difficult for sociologists to gain access to a research laboratory

(C) Sociologists are not rational or critical enough in their approach

(D) We cannot collect empirical data about social life

**22.** Which of the following is not related to definition of religion ?

(A) Attitude towards super human powers

(B) Expresses superstitions and animism

(C) Stimulates disobedience to their rulers

(D) Envisages honesty and virtues

**23.** Who has defined Sociology as "a science for scientific social development" ?

(A) Herbert Spencer

(B) A.W. Green

(C) Auguste Comte

(D) G.D. Mitchell

**21.** సహజ ప్రపంచాన్ని అధ్యయనం చేసినట్లు సమాజాన్ని అధ్యయనం చేయలేం ఎందుకంటే

(A) మానవ ప్రవర్తన అర్థవంతంగా ఉండి అది వ్యక్తులు సంస్కృతులపరంగా వైవిధ్యంగా ఉంటుంది

(B) సమాజ శాస్త్రవేత్తలకు పరిశోధనా ప్రయోగశాలల లభ్యత కష్టంగా ఉంటుంది

(C) సమాజ శాస్త్రవేత్తలు వారి ఉపగమాలలో (approach) హేతుబద్ధంగా లేదా విమర్శనాత్మకంగా ఉండరు

(D) సామాజిక జీవనానికి సంబంధించి అనుభవపూర్వక సమాచారాన్ని మనం సేకరించలేము

**22.** కింది వాటిలో ఏది మతానికి సంబంధించని నిర్వచనం ?

(A) అధి మానవ శక్తుల పట్ల గల వైఖరి

(B) మూఢ నమ్మకాలను మరియు సర్వాత్మకతను ప్రకటిస్తుంది

(C) పాలకుల పట్ల అవిధేయతను ప్రేరేపించేది

(D) నిజాయితీ మరియు ఔన్నత్యాలను ప్రవచిస్తుంది

**23.** సామాజిక వికాసాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రమని నిర్వచించినవారు

(A) హెర్బర్ట్ స్పెన్సర్

(B) A.W. గ్రీన్

(C) ఆగస్ట్ కోమ్టే

(D) G.D. మిచెల్

24. Marriage taking place within the same caste is

(A) Hypergamy

(B) Hypogamy

(C) Endogamy

(D) Exogamy

25. **Statement I :** Concept learning results in a common response to a similar class of stimuli.

**Statement II :** Problem solving involves higher-order thinking to solve problems.

(A) Statements I and II are correct

(B) Statement I is correct and II is incorrect

(C) Statement II is correct and I is incorrect

(D) Statements I and II are incorrect

26. Identical twins provide a natural experiment for the study of

(A) The relative contributions of nature and nurture

(B) The interaction of closely related individuals

(C) The relationship between maturation and learning

(D) The effects of reinforcement and punishment in development

24. ఒకే కులంలో జరిగే వివాహాన్ని ఇలా పిలుస్తారు

(A) హైపర్‌గమి

(B) హైపోగమి

(C) ఎండోగమి

(D) ఎక్సోగమి

25. **ప్రవచనం I :** ఒకే రకమైన ఉద్దీపనలకు ఒకే రకమైన ప్రతిస్పందనలను చేయడమే భావనా అభ్యసనం

**ప్రవచనం II :** సమస్య సాధన అనేది ఉన్నత శ్రేణి ఆలోచనను కలిగి ఉంటుంది

(A) ప్రవచనాలు I మరియు II సరైనవి

(B) ప్రవచనం I సరైనది మరియు II సరైనది కాదు

(C) ప్రవచనం II సరైనది మరియు I సరైనది కాదు

(D) ప్రవచనాలు I మరియు II సరైనవి కావు

26. కింది వాటిలో ఏ అధ్యయనానికి సమరూప కవలలు సహజ ప్రయోగంగా పనికివస్తారు

(A) ప్రకృతి మరియు పెంపకాల సాపేక్ష దోహదాలు

(B) సన్నిహిత బంధుత్వం కలిగిన వ్యక్తుల పరస్పర చర్యలు

(C) పరిణత మరియు అభ్యసనల మధ్య సంబంధం

(D) వికాస ప్రక్రియలో పునర్బలనం మరియు దండనల ప్రభావాలు

**27.** Which of the following is correct ?

(A) Chromosomes are the basic unit of heredity

(B) Chromosomes are found only in reproductive cells

(C) Genes determine such things as hair colour, body structure and intellectual potential

(D) A male with a strong genetic inheritance will father substantially more male than female children

**28.** Which of the following is among the three factors that must be taken into account in answering questions about the relative contribution of heredity and environment ?

(A) The interaction between nature and nurture starts soon after birth

(B) Racial differences in contribution of nature and nurture exist

(C) Environmental factors have an adverse effect on the intellectual potential of all humans

(D) Inherited traits are expressed in behaviour only if the environment encourages them

**27.** కింది వాటిలో ఏది సరైనది ?

(A) అనువంశికతకు ఆధార భూతాలు క్రోమోజోమ్‌లు

(B) క్రోమోజోమ్‌లు కేవలం పునరుత్పాదక కణాలలోనే ఉంటాయి

(C) వెంట్రుకల రంగు, శరీర నిర్మాణం మరియు బౌద్ధిక సామర్థ్యాలను జన్యువులు నిర్ధారిస్తాయి

(D) బలమైన జన్యుపర వారసత్వం కలిగిన పురుషుడు ఆడ శిశువులకంటే ఎక్కువగా మగ శిశువులను కంటాడు

**28.** అనువంశికత మరియు పరిసరాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి పరిగణనలోకి తీసుకోవలసిన మూడు కారకాలలో ఒకటి కింద ఇచ్చిన వాటిలో ఏది ?

(A) పుట్టిన వెంటనే ప్రకృతి మరియు పెంపకాల మధ్య పరస్పర చర్య మొదలవుతుంది

(B) ప్రకృతి మరియు పెంపకాలకు సంబంధించి జాతిపర భేదాలుంటాయి

(C) మానవులందరి బౌద్ధిక సామర్థ్యాల పైన పరిసరాల ప్రభావం ప్రతికూలంగా ఉంటుంది

(D) అనువంశికంగా సంక్రమించిన లక్షణాలు పరిసరాల ప్రోత్సాహం ఉంటేనే ప్రవర్తనలో ప్రకటితమవుతాయి

**29.** Teaching machines present material to students in small steps, which is characteristic of ______ procedures.

(A) Shaping

(B) Generalization

(C) Discrimination

(D) Partial Reinforcement

**30.** Strong attachment develops among infants of 8 to 15 months due to

(A) Fearfulness and dependence

(B) Anxiety and depression

(C) Temper tantrums and attention-seeking behaviour

(D) Curiosity and self-direction

**31.** The growth spurt associated with puberty occurs _____ puberty begins for girls, and _____ puberty begins for boys.

(A) After; after

(B) After; before

(C) Before; after

(D) Before; before

**29.** బోధనా యంత్రాలు సామగ్రిని విద్యార్థులకు చిన్న సోపానాలలో ప్రదర్శిస్తాయనేది కింద తెలిపిన ఏ పద్ధతి లక్షణం ?

(A) ఆకృతీకరణ

(B) సాధరణీకరణ

(C) విచక్షణ

(D) పాక్షిక పునర్బలనం

**30.** ఎనిమిది నుంచి పదిహేను నెలల వయస్సులోని శిశువులలో కింద తెలిపిన వాటిలో వేటి వల్ల బలమైన అనుబంధం పెరుగుతుంది ?

(A) భయం మరియు పరాధీనత

(B) ఆదుర్దా మరియు వ్యాకులత

(C) హఠం చేయడం మరియు దృష్టినాకర్షించడం

(D) కుతూహలం మరియు స్వీయ నిర్దేశన

**31.** యవ్వనారంభ దశలో హఠాత్తుగా పెరుగుదల చోటుచేసుకోవడమనేది బాలికలలో యవ్వనారంభ దశ ప్రారంభమయ్యే __________ బాలురలో యవ్వనారంభ దశ ప్రారంభమయ్యే ____________ జరుగుతుంది

(A) తరువాత ; తరువాత

(B) తరువాత ; ముందుగా

(C) ముందుగా ; తరువాత

(D) ముందుగా ; ముందుగా

32. The concept of object permanence is one of the great intellectual achievements of the infants during the

(A) Sensori-motor stage

(B) Pre-operational stage

(C) Concrete operational stage

(D) Formal operational stage

33. Infancy ends and childhood begins when a child

(A) Can move about independently

(B) Can begin to represent the world abstractly through language

(C) Has his or her first birthday

(D) Loses the primary reflexes

34. Critics of IQ tests are most concerned with

(A) The Halo effect

(B) Test-taking sophistication

(C) Interpretation of scores

(D) The effect of motivation on scores

32. శిశువులలో కింద ఇచ్చిన వాటిలో ఏ దశలో వస్తు శాశ్వతత్వ భావన ఏర్పడి గొప్ప బౌద్ధిక సాధన జరుగుతుంది

(A) ఇంద్రియ చాలక దశ

(B) పూర్వప్రచాలక దశ

(C) మూర్తప్రచాలక దశ

(D) నియత ప్రచాలక దశ

33. శిశువులో శైశవ దశ ముగిసి బాల్య దశ ప్రారంభమయ్యేది ఎప్పుడు ?

(A) స్వతంత్రంగా కదల గలిగినప్పుడు

(B) భాష ద్వారా ప్రపంచాన్ని అమూర్తంగా ప్రాతినిధ్యం వహించగలిగినప్పుడు

(C) అతడు లేక ఆమె మొదటి పుట్టిన రోజు జరుపుకున్నప్పుడు

(D) ప్రాథమిక ప్రతిక్రియలు కోల్పోయినప్పుడు

34. ప్రజ్ఞా పరీక్షలను విమర్శించే వారు కింది వాటిలో దేనిని దృష్టిలో పెట్టుకుంటారు

(A) పరివేష ప్రభావం (halo effect)

(B) పరీక్ష తీసుకోవడంలోని నిపుణత

(C) గణనల వ్యాఖ్యానం

(D) గణనల పై ప్రేరణ ప్రభావం

**35.** Match the following :

| | |
|---|---|
| a. Likert | 1. Social distance scale |
| b. Bogardus | 2. Group dynamics |
| c. Lewin | 3. Learning theory |
| d. Hull | 4. Five point attitude scale |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 4 | 3 |
| (B) | 4 | 1 | 2 | 3 |
| (C) | 2 | 4 | 3 | 1 |
| (D) | 2 | 1 | 4 | 3 |

**36.** Intelligence is expressed as a quotient and the formula used to arrive at I.Q. is

(A) $\frac{\text{M.A.} \times \text{C.A.}}{100}$

(B) $\frac{\text{M.A.}}{\text{C.A.}} \times 100$

(C) $\frac{\text{C.A.}}{\text{M.A.}} \times 100$

(D) M.A. x C.A. x 100

**35.** కింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| a. లికర్ట్ | 1. సాంఘిక దూర మాపని |
| b. బొగార్డస్ | 2. సమూహ గతిశీలత |
| c. లెవిన్ | 3. అభ్యసనా సిద్ధాంతం |
| d. హల్ | 4. పంచ బింధువైఖరి మాపని |

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 4 | 3 |
| (B) | 4 | 1 | 2 | 3 |
| (C) | 2 | 4 | 3 | 1 |
| (D) | 2 | 1 | 4 | 3 |

**36.** ప్రజ్ఞనం భాగ లబ్దంగా ప్రకటిస్తారు. ప్రజ్ఞాలబ్ధిని కనుక్కోవడానికి ఉపయోగించే సూత్రం

(A) $\frac{\text{M.A.} \times \text{C.A.}}{100}$

(B) $\frac{\text{M.A.}}{\text{C.A.}} \times 100$

(C) $\frac{\text{C.A.}}{\text{M.A.}} \times 100$

(D) M.A. × C.A. × 100

**37.** Intelligence is the ability

(A) To learn

(B) To adjust oneself to new situations

(C) To think in terms of ideas

(D) To do all the three above

**38.** Down's syndrome is one of the probable causes of

(A) Mental retardation

(B) Visual Impairment

(C) Slow learning

(D) Learning disability

**39. Statement – 1** : To collect factual information we prefer to use open ended questionnaire.

**Statement – 2** : Closed ended questionnaire is most preferred as it is akin to data processing.

(A) Both the statements are true

(B) Both the statements are false

(C) Statement 1 is true but not statement-2

(D) Statement 2 is true but not statement-1

**37.** ప్రజ్ఞ అనేది దేనికి సంబంధించిన సామర్థ్యం

(A) అభ్యసించడానికి

(B) తనను తాను నూతన పరిస్థితులకు సర్దుబాటు చేసుకోగలగడానికి

(C) భావనల పరంగా ఆలోచించడానికి

(D) పైన తెలిపిన మూడింటిని చేయడానికి

**38.** కింద వాటిలో దేనికి సంబంధించిన సంభావ్య కారణాలలో డౌన్స్ సిండ్రోమ్ కూడా ఒకటి

(A) మానసిక మాంద్యత

(B) దృష్టివైకల్యం

(C) నిదాన అభ్యసనం

(D) అభ్యసన అశక్తత

**39.** ప్రవచనం **I :** వాస్తవమైన సమాచారాన్ని సేకరించడానికి మనం స్వేచ్ఛాపూరిత, ప్రశ్నావళి ఉపయోగిస్తాము

ప్రవచనం **II :** సమాచార విశ్లేషణకు అనుకూలంగా ఉండటంవల్ల నిర్ధారిత ప్రశ్నావళిని ఎక్కువగా ఎంచుకొంటాం

(A) రెండు ప్రవచనాలు సరైనవి

(B) రెండు ప్రవచనాలు సరైనవి కావు

(C) ప్రవచనం 1 సత్యం కాని ప్రవచనం 2 అసత్యం

(D) ప్రవచనం 2 సత్యం కాని ప్రవచనం 1 అసత్యం

40. To test the response pattern given by a sample of subjects to an 'attitude' statement with five alternative responses, we have to use

(A) Chi square test

(B) Chi square test with normal probability hypothesis

(C) Chi square test with equal probability hypothesis

(D) Chi square test with law of independence hypothesis

41. In ethnic studies the most preferred method of data collection is

(A) Indirect observation

(B) Participatory observation

(C) Conducting formal interviews

(D) Employing a questionnaire

42. Find T score of 65 which is taken from the distribution whose mean is 42 and standard deviation is 11.5.

(A) 58

(B) 47

(C) 70

(D) 74

40. ఒక 'వైఖరి' ప్రవచనానికి ఐదు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలున్నపుడు ప్రతిచయనంలోని వ్యక్తులు ఇచ్చిన ప్రతిస్పందనల క్రమాన్ని పరీక్షించడానికి మనం ఉపయోగించవలసింది

(A) కై స్క్వార్ పరీక్ష

(B) సాధారణ సంభావ్యత పరికల్పనతోపాటు కై స్క్వార్ పరీక్ష

(C) సమాన సంభావ్యత పరికల్పనతోపాటు కై స్క్వార్ పరీక్ష

(D) స్వతంత్ర పరికల్పన నియమంతో పాటు కై స్క్వార్ పరీక్ష

41. నరవర్గ అధ్యయనాలలో సమాచార సేకరణకు ఎక్కువగా ఎంచుకొనే పద్ధతి

(A) పరోక్ష పరిశీలన

(B) భాగస్వామ్య పరిశీలన

(C) నియత పరిపృచ్ఛలను నిర్వహించడం

(D) ప్రశ్నావళిని ఉపయోగించడం

42. అంకమధ్యమం 42 గా ప్రామాణిక విచలనం 11.5 గా ఉన్న విభాజనం నుంచి తీసుకున్న 65 కు 'T' గణనను కనుక్కోండి

(A) 58

(B) 47

(C) 70

(D) 74

43. **Statement-1** : The underachievers are those who score less than their IQ.

**Statement-2** : Unlike low achievers, the under achievers are seen at all positions in the scale.

(A) Both the statements are correct

(B) Statement 1 is correct but the other is incorrect

(C) Statement 2 is correct and the other is incorrect

(D) Both the statements are incorrect

**44.** If we want to nullify the influence of one variable on the relationship of two variables, we use

(A) Multiple correlation

(B) Product moment correlation

(C) Biserial correlation

(D) Partial correlation

**45.** The group of individuals that has one or more characteristics in common in which the researcher is interested, that group is known as

(A) The population

(B) The sample

(C) The sub population

(D) The sub sample

**43.** ప్రవచనం **I** : వారి ప్రజ్ఞాలబ్ధి కంటే తక్కువగా గణనలు సాధించేవారిని అల్ప సాధకులు అంటారు

ప్రవచనం **II** : తక్కువగా సాధించేవారికంటే అల్ప సాధకులు మాపని పైఅన్ని స్థానాలలో కనబడుతారు

(A) రెండు ప్రవచనాలు సరైనవే

(B) ప్రవచనం 1 సరైనది కాని రెండవది సరైనది కాదు

(C) ప్రవచనం 2 సరైనది కాని మొదటిది సరైనది కాదు

(D) రెండు ప్రవచనాలు సరైనవి కావు

**44.** రెండు చరరాశుల సంబంధం పై ఒక చరరాశి ప్రభావాన్ని శూన్యం చేయాలనుకుంటే మనం ఉపయోగించేది

(A) బహుళ సహసంబంధం

(B) లబ్ద తాత్కాలిక సహసంబంధం

(C) బైసీరియల్ సహసంబంధం

(D) పాక్షిక సహసంబంధం

**45.** ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లక్షణాలలో సారూప్యత ఉన్న వ్యక్తుల సమూహం పట్ల పరిశోధకుడు ఆసక్తి కలిగి ఉంటే ఆ సమూహాన్ని ఇలా పిలుస్తారు

(A) జనాభా

(B) ప్రతిచయనం

(C) ఉప జనాభా

(D) ఉప ప్రతిచయనం

46. A researcher is conducting an experiment on a large group and the method of controlling unwanted variables, he would adopt

(A) Matching

(B) Randomisation

(C) Elimination

(D) Balancing

47. There are two lists. You have to match the statement given in the List-A with the terms given in List-B.

| List-A | List-B |
|---|---|
| a. Research by the user for the user | (i) Evaluative Research |
| b. Research for applicability | (ii) Fundamental Research |
| c. Research for general abstract knowledge | (iii) Applied Research |
| | (iv) Action Research |

| | a | b | c |
|---|---|---|---|
| (A) | (iv) | (ii) | (i) |
| (B) | (iv) | (iii) | (i) |
| (C) | (iii) | (iv) | (ii) |
| (D) | (iv) | (iii) | (ii) |

46. ఒక పరిశోధకుడు ఒక పెద్ద సమూహం పై ప్రయోగాన్ని నిర్వహించదలచుకొంటే ఆ సమూహంలో అనవసర చరరాశులను నియంత్రించడానికి చేపట్టవలసింది

(A) జతచేయుట

(B) యాధృచ్ఛిక కూర్పు

(C) తొలగింపు

(D) సమతౌల్యం చేయుట

47. పట్టిక A లోని అంశాల ను పట్టిక B లోని అంశాలతో జతపరచి కింద ఇచ్చిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి

| పట్టిక -A | పట్టిక -B |
|---|---|
| a. ఉపయోగించే వారి కోసం ఉపయోగించే వారే చేసే పరిశోధన | (i) మూల్యాంకన పరిశోధన |
| b. అనువర్తనీయత కోసం చేసే పరిశోధన | (ii) మౌలిక పరిశోధన |
| c. సాధారణ అమూర్త జ్ఞానం కోసం చేసే పరిశోధన | (iii) అనువర్తిత పరిశోధన |
| | (iv) క్రియాత్మక పరిశోధన |

| | a | b | c |
|---|---|---|---|
| (A) | (iv) | (ii) | (i) |
| (B) | (iv) | (iii) | (i) |
| (C) | (iii) | (iv) | (ii) |
| (D) | (iv) | (iii) | (ii) |

**48.** The degree to which findings of a study can be generalized to a wider population is known as

(A) Precision validity

(B) Construct validity

(C) External validity

(D) Internal validity

**49.** If a researcher rejects a null hypothesis, the research is either

(A) Incorrect or made a type 1 error

(B) Correct or made a type 1 error

(C) Incorrect or made a type 2 error

(D) Correct or made a type 2 error

**50.** Which of the following is not a characteristic of structured interviews ?

(A) There is an order and sequence in questions asked during interview

(B) There is complete flexibility and freedom for deciding direction of interview

(C) There is scope for laying down instructions for responding in a particular way

(D) There is a laid down procedure for conducting the interview

**48.** ఒక అధ్యయనంలోని ఫలితాలను విస్తృత జనాభాకు సాధారణీకరించే స్థాయిని ఇలా పిలుస్తారు

(A) ఖచ్చిత సప్రమాణత

(B) నిర్మిక సప్రమాణత

(C) బాహ్య సప్రమాణత

(D) అంతర్గత సప్రమాణత

**49.** ఒక పరిశోధకుడు శూన్య పరికల్పనను తిరస్కరిస్తే ఆ పరిశోధన

(A) సరైనది కాదు అది మొదటి రకం దోషాన్ని కలిగి ఉంది

(B) సరైనది లేదా అది మొదటి రకం దోషాన్ని కలిగి ఉంది

(C) సరైనది కాదు లేదా అది రెండవ రకం దోషాన్ని కలిగి ఉంది

(D) సరైనది లేదా అది రెండవ రకం దోషాన్ని కలిగి ఉంది

**50.** కింది వాటిలో ఏది నిర్మిత పరిపృచ్ఛ లక్షణం కాదు

(A) పరిపృచ్ఛ నిర్వహణలో ప్రశ్నలను ఒక క్రమంలో వరుసలో అడగటం ఉంటుంది

(B) పరిపృచ్ఛ దిశను నిర్ణయించడంలో సంపూర్ణ నమ్యత, స్వేచ్ఛా ఉంటాయి

(C) ఒక ప్రత్యేక విధానం ప్రకారం ప్రతిస్పందించే విధంగా ఆదేశాలను విధించడానికి అవకాశం ఉంటుంది

(D) పరిపృచ్ఛను నిర్వహించడానికి ఒక పద్ధతి నిర్ధారించబడి ఉంటుంది

Space for Rough Work

## Space for Rough Work

**Space for Rough Work**